95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 142

సోమవారం, జూలై 14, 2025 పేజీలు:8 వెల 2రూ.




## కోట శ్రీనివాసరావు మృతి

# సినీ రంగానికి తీరని లోటు..

అమరావతి: ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతికి ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరణం విచారకరమన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళా సేవ, పోషించిన పాత్రలు చిరస్మరణీయమని తెలిపారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. 1999లో విజయవాడ నుంచి కోట శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేశారని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




మిగతాది 2లో

## మహాకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

సికింద్రాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరకు హాజరయ్యారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు సీఎంకు వేదాశీర్వచనాలిచ్చారు. సీఎం వెంట మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ ఉన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని రేవంత్‌రెడ్డి ప్రార్థించారు.

మహాకాళి బోనాల జాతర ఘనంగా సాగుతోంది. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా 6 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. నేడు బోనాలు, ఫలహారబండ్ల ఊరేగింపు, 14న రంగం, పోతరాజుల గావు, అంబారీపై అమ్మవారి ఊరేగింపు జరగనుంది. ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.





## ఘనంగా ప్రారంభమైన ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి తెల్లవారుజామునే మహా మంగళ హారతి ఇచ్చారు. అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తొలి బోనం సమర్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.





## చాలా దారుణమైన వ్యాఖ్యలు.. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి: కవిత



2లో

## వాళ్లిద్దరిపై ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు: కవితపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం



2లో

## కేరళ సీఎం విజయన్ నివాసానికి బాంబు బెదిరింపు



2లో

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద ప్రవాహం



సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,49,826 క్యూసెక్కులు జలాశయంలోకి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,15,625 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 33,015 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఒక స్పిల్ వే గేటు ఎత్తి 27,295 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.30 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 206.9 టీఎంసీలుగా నమోదైంది.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు



2లో

# సంపాదకీయం

## ఆ ఇద్దరికీ నేనే టార్గెట్

పరామర్శల పేరిట ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జరుపుతున్న పర్యటనలు ఎందుకు వివాదాస్పదం అవుతున్నాయి? పరామర్శలతో బాధితులకు సాంత్వన కలిగించాలి గానీ బలప్రదర్శన జరపడం ఏమిటి? పరామర్శల పేరిట జగన్‌రెడ్డి బయలుదేరినప్పటి నుంచి తిరిగి వెళ్లేవరకు ఉద్రిక్తతలు ఎందుకు చోటుచేసుకుంటున్నాయి? పరామర్శ యాత్రలలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు అతిగా ఆవేశపడటం దేనికి సంకేతం? ఇంతకీ ఈ బలప్రదర్శనలు జగన్‌రెడ్డి బలుపా? వాపా? రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడాది మాత్రమే అయింది. ఇంతలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అంత వ్యతిరేకత ఏర్పడుతుందా? ఒకవేళ ప్రజల్లో నిజంగానే వ్యతిరేకత ఏర్పడినా ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉంది. మరి ఇప్పటి నుంచే 'సీఎం సీఎం' అని కార్యకర్తలు, అభిమానులతో నినాదాలు ఇప్పించుకోవడం వల్ల జగన్‌రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి అయిపోరు కదా? జగన్ పరామర్శ యాత్రలకు వస్తున్న జనం బలుపునకు సంకేతమని ఆయన మద్దతుదారులు సంబరపడిపోతుండగా, అదంతా వాపేనని, ఒక పథకం ప్రకారం కార్యకర్తలు, అభిమానులను పోగేసి గొడవ చేయిస్తున్నారని కూటమి నేతలు భావిస్తున్నారు. జగన్‌రెడ్డి రాజకీయ ఎత్తుగడలను అర్థం చేసుకోలేనివారు తమకు తోచిన విశ్లేషణలు చేస్తున్నారు. ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో అనూహ్య పరాజయాన్ని చవిచూసిన ఆయన తేరుకోవడానికి ఎంతో సమయం పట్టలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన తెలుగుదేశం పార్టీ కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. కొవిడ్ కూడా వచ్చి పడటంతో 2022 వరకు తెలుగుదేశం నాయకులు బయటకు రాలేదు. దానికితోడు ప్రభుత్వం వేధింపులు పెరిగిపోవడంతో ప్రతిపక్షాలు కకావికలం అయ్యాయి.

తెలుగుదేశం నాయకులు పలువురు కలుగుల్లో దూరిపోయారు. దీంతో ఆ పార్టీ బలహీనత జగన్‌రెడ్డికి తెలిసిపోయింది. ప్రతిపక్షం నుంచి చెప్పుకోదగిన ప్రతిఘటన ఎదురుకాకపోవడంతో అంతా సవ్యంగా ఉందని జగన్ అండ్ కో భావించారు. ఫలితమే గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడం. తెలుగుదేశం నాయకుల బలహీనతలను గుర్తించిన జగన్‌రెడ్డి.. ఓటమి నుంచి కోలుకొని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అధికార పక్షానికి కంటి మీద కునుకు లేకుండా చేయడం కోసం వ్యూహ రచన చేసుకున్నారు. ఫలితమే పరామర్శల సందర్భంగా కార్యకర్తలతో హడావిడి చేయడం. నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే హడావిడి ఎందుకు? అన్న అనుమానం కలగడం సహజం. జగన్‌రెడ్డి తెలివితక్కువవాడు కాదు. రాజకీయంగా ఆయన ఎత్తుగడలు ప్రత్యేకంగా ఉంటాయి. నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో తామే అధికారంలోకి వస్తామన్న భరోసా, ఆత్మస్థైర్యాన్ని కార్యకర్తలు, అభిమానుల్లో నింపడం ప్రధాన ఉద్దేశం అయినప్పటికీ మరో లక్ష్యం కూడా ఇందులో ఉంది. కార్యకర్తల్లో భరోసా కల్పించడానికి మళ్లీ అధికారంలోకి వస్తామని ఏ రాజకీయ పార్టీ అయినా ప్రచారం చేసుకోవడం సహజం. జగన్‌రెడ్డి ఆలోచనలు మాత్రం అంతటితో ఆగిపోవు. ప్రతిపక్షంలో ఉండి కూడా అధికారపక్షాన్ని భయపెట్టడానికి ఆయన వినూత్న ఎత్తుగడలు ఎంచుకున్నారు. తెలుగునాట రాజకీయాలు ఇదివరకులా లేవు. ప్రతిపక్షంలో మనుగడ సాగించడం కష్టతరంగా మారింది. ఈ కారణంగానే 11 సీట్లకు మాత్రమే పరిమితమైనా అధికారపక్షంలో ఉన్న వారిని భయపెట్టే మార్గాన్ని జగన్‌రెడ్డి ఎంచుకున్నారు. ఆయన ఐదేళ్ల పాలనను చూసిన ప్రజలు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఆయనంటే వణుకు ఏర్పడింది. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే? అన్న భయం సామాన్య ప్రజల నుంచి వివిధ స్థాయిల్లో ఉన్నవారిలో ఏర్పడింది. ఇది గమనించిన జగన్‌రెడ్డి భయపెట్టడాన్నే నమ్ముకున్నారు. ముందుగా సొంత పార్టీ కార్యకర్తల్లో భవిష్యత్తుపై నమ్మకం కలిగించడం ఎలా? ఆ తర్వాత అధికార కూటమి నాయకులు తన జోలికి, తమ వాళ్ల జోలికీ రాకుండా చేయడం ఎలా? అన్న దానిపై కసరత్తు చేశారు. ఈ కసరత్తు నుంచే భయపెట్టాలి అన్న ఆలోచన వచ్చింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తాడంటారా? అన్న ప్రశ్న ప్రతి ఇద్దరిలో ఒకరి నుంచి వస్తోంది.

ఆయన మళ్లీ గెలిస్తే పరిస్థితి ఏమిటి? అన్న భయం కూడా వారిలో వ్యక్తమవుతోంది. రాజకీయాలతో సంబంధం లేనివారిలో అలాంటి భయాందోళనలు ఉంటే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నేతల్లో కూడా ఇలాంటి భయాందోళనలు ఉండటం ఆశ్చర్యంగా ఉంది. దీన్నిబట్టి జగన్‌రెడ్డి ఎత్తుగడ ఫలించినట్టే కదా! పరిస్థితి ఎంత వరకూ వెళ్లిందంటే అధికారుల్లోనూ ఈ భయం ఏర్పడింది. ఫలితంగా వారు చురుగ్గా వ్యవహరించలేకపోతున్నారు.

# కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటు..

మొదటిపేజీ తరువాయి

**కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటు: రేవంత్‌రెడ్డి**

కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం: వెంకయ్యనాయుడు**

ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం చాలా బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. "ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా" అని వెంకయ్యనాయుడు తెలిపారు.

**తెలుగు భాష.. యాస తెలిసిన నటుడు: పవన్‌కల్యాణ్**

"తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష... యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. ఓ పిసినారిగా, ఓ క్రూరమైన విలన్‌గా, ఓ మధ్య తరగతి తండ్రిగా, ఓ అల్లరి తాతయ్యగా.. ప్రతి పాత్రలో ఒదిగిపోయారు. నా మొదటి చిత్రం 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి..'లో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తర్వాత పలు సినిమాల్లో కలిసి నటించాం. కోట శ్రీనివాసరావు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను"

**విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు: కేసీఆర్**

కోట శ్రీనివాసరావు మృతికి మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు అని తెలిపారు. ప్రేక్షక హృదయాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకున్నారని చెప్పారు. కోట మరణంతో సినీరంగం ఒక గొప్ప నటుడుని కోల్పోయిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**పాత్ర ఏదైనా ఆయన మాత్రమే చేయగలడు: చిరంజీవి**

"లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు ఇక లేరనే వార్త ఎంతో కలచివేసింది. 'ప్రాణం ఖరీదు' తో ఆయన నేనూ ఒకేసారి సినిమా కెరీర్ ప్రారంభించాం. ఆ తర్వాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రని తన విలక్షణ, ప్రత్యేక శైలితో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారక్టర్ ఇలా ఏ పాత్ర అయినా తను మాత్రమే చేయగలడన్న గొప్పగా నటించారు. ఇటీవల ఆయన కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయన్ని మరింత మానసికంగా కుంగదీసింది. కోట శ్రీనివాసరావులాంటి నటుడు లేని లోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రేమికులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా"

**సినీ పరిశ్రమ 'కోట' కూలిపోయింది: తనికెళ్ల భరణి**

కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి.. నటుడు తనికెళ్ల భరణి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ పరిశ్రమ 'కోట' కూలిపోయిందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగా దశాబ్దాలకు పైగా పరిచయం ఉందని చెప్పారు. సామాన్య మధ్యతరగతిలో పుట్టి అంచలంచెలుగా సినీ శిఖరంగా ఎదిగిన ఆయన ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. వేసిన ప్రతి వేషం సంపూర్ణ నటుడిగా ఆయనకు గుర్తింపు తెచ్చిందని వివరించారు. నాటకాలు అంటే కోట శ్రీనివాసరావుకు ఎనలేని ఆసక్తి అని.. అదే సినీ రంగ ప్రవేశానికి పునాది వేసిందని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

"కోట శ్రీనివాసరావు గారు.. ఆ పేరే చాలు. ఎనలేని నటనా చాతుర్యం. ప్రతి పాత్రకు తనదైన శైలిలో ప్రాణం పోసిన మహానటుడు. నా సినీ ప్రయాణంలో ఆయనతో నటించిన, పంచుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా" – ఎన్టీఆర్

"కోట శ్రీనివాసరావుగారి మరణ వార్త నన్నెంతో కలచివేసింది. నటనలో నిష్ణాతుడు, పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన లెజెండ్. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి" – రాజమౌళి

"ఒక దిగ్గజ నటుడు.. మంచి మనసు ఉన్న వ్యక్తి.. పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారు తెలుగు సినిమాపై చెరగని ముద్ర వేశారు. నాకెంతో ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. ఆయన మరణ వార్త విని నా హృదయం ముక్కలైంది" – మంచు మనోజ్

"విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి మరణం తెలుగు ఇండస్ట్రీకి మాత్రమే కాదు ఇండియన్ సినిమాకు తీరని లోటు. ఎన్నో సినిమాల్లో ఆయన నటన అద్భుతం. స్క్రీన్ మీద కొన్నిసార్లు భయపెట్టి.. ఇంకొన్నిసార్లు కోపం తెప్పించి.. మరికొన్నిసార్లు కడుపులు చెక్కలయ్యేలా నవ్వించి.. చివరికి ఇలా మనకు బాధ మిగిల్చి వెళ్లిపోయారాయన. ఆయన గురించి చెప్పేంత అనుభవం నాకు లేదు కానీ, అలాంటి నటుడు మళ్లీ తెలుగు ఇండస్ట్రీకి దొరకరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా" – సాయి దుర్గా తేజ్

"కోట శ్రీనివాసరావు మరణ వార్త నన్నెంతో కలచివేసింది. వెండితెర ఒక గొప్ప నటుడిని కోల్పోయింది. 'సత్యం' సినిమా వల్ల ఆయనతో కలిసి వర్క్ చేసే అవకాశం నాకు లభించింది. ప్రతి నాయకుడిగా వివిధ భాషా చిత్రాల్లో ఆయన నటించారు. రాంగోపాల్ వర్మ రూపొందించిన 'సర్కార్'లో ఆయన నటన ఎప్పటికీ మరవలేనిది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా" – విశాల్

"సినీ రంగంలో ఉన్న అతి కొద్దమంది గొప్ప నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నటనతో నా సినిమాలు 'శివ', 'గాయం', 'మనీ', 'సర్కార్', 'రక్త చరిత్ర' మరింత ప్రభావవంతంగా వచ్చాయి. అది వెలకట్టలేనిది. కోట శ్రీనివాసరావు గారు మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ, మీ పాత్రలు బతికే ఉంటాయి" – దర్శకుడు రాంగోపాల్‌వర్మ

"కోట శ్రీనివాసరావును చూస్తూ, ఆరాధిస్తూ.. ఆయన్నుంచి నేర్చుకుంటూ పెరిగాను. ఆయన నా కుటుంబంలో వ్యక్తిలాంటి వారు. ఆయనతో కలిసి పని చేసిన క్షణాలు.. నాకు తీపి జ్ఞాపకాలు. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" – సినీనటుడు రవితేజ

"కోట శ్రీనివాసరావు లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నా. నటన ఉన్నంత కాలం ఆయన ఉంటారు. కోట శ్రీనివాసరావు నటరాజపుత్రులు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. దాదాపు 4 దశాబ్దాల పాటు మేము కలిసి పనిచేశాం" –బ్రహ్మానందం

"కోట శ్రీనివాసరావు గారు లేరన్న వార్త కలచివేసింది. ఆయన తెలుగు సినిమా లెజెండ్. విలక్షణ నటుడు. లక్ష్మీపతి, గురు నారాయణ, సాంబశివుడు, తాడి మట్టయ్య.. ఇలా తాను ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకు ప్రాణం పోశారు. ఓ శకం ముగిసింది. ఓ శాంతి" – నారా రోహిత్

## వాళ్లిద్దరిపై ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు: కవితపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బీసీ ఉద్యమం ఆగిపోతుందనుకుంటే అది భ్రమేనని మల్లన్న చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.

"ఉదయం 11.30 గంటల ప్రాంతంలో 30 మంది దాడికి పాల్పడ్డారు. మా గన్‌మెన్లు ఎంత నిలవరించినా వినకుండా లోపలికి వచ్చారు. కవిత అనుచరుల దాడిలో నా చేతికి గాయమైంది. నా గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు యత్నించారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మేం చేసే ప్రయత్నం ఇసుమంత కూడా తగ్గదు. మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తాం. ఇలాంటి వాటికి నేను భయపడను. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది.

తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి.. గాల్లోకి కాల్పులు జరిపిన గన్‌మెన్

బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మేం పోరాడుతున్నాం. ప్రభుత్వం మా సలహాలను స్వీకరిస్తోంది.. పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోంది. ఈ విషయంలో కవితకు ఎందుకు బాధ?ఉనికి కోసం అయితే కేసీఆర్‌ను అడగాలి. కేసీఆర్, కేటీఆర్‌పై ఉన్న ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు. 10 ఏళ్లు ఈ రాష్ట్రాన్ని మీ కుటుంబం దోచుకుతిన్నది. ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి. మా కార్యాలయంలో పడిన రక్తపు మరకల సాక్షిగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాం" అని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు.

# వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు


మొదటిపేజీ తరువాయి

పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025–2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు." ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.

# కేరళ సీఎం విజయన్ నివాసానికి బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి

తిరువనంతపురం: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారిక నివాసానికి బాంబు బెదిరింపు వచ్చింది. తంపనూరు పోలీస్ స్టేషన్‌కు గుర్తు తెలియని వ్యక్తులు ఇ-మెయిల్ పంపారు. క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతున్నాయంటూ ఇ-మెయిల్‌లో పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయన నివాసంలో విస్తృతంగా తనిఖీలు చేసి.. అది నకిలీ ఇ-మెయిల్‌గా తేల్చారు.



కావాల్సింది సారీ కాదు.. న్యాయం: లాకప్‌డెత్ మరణంపై విజయ్

"బాంబు బెదిరింపు తర్వాత ముఖ్యమంత్రి నివాసాన్ని డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాం. కానీ ఎక్కడా అనుమానాస్పదంగా కనబడలేదు" అని పోలీసులు వెల్లడించారు. తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల వచ్చిన బాంబు బెదిరింపుల వ్యవహారంతో తాజాగా వచ్చిన ఇ-మెయిల్‌కు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## చాలా దారుణమైన వ్యాఖ్యలు.. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మల్లన్నపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు చేశారు. విచక్షణాధికారాలు ఉపయోగించి ఆయన్ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు."తెలంగాణలో మహిళలకు ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. బోనం ఎత్తుకున్న ఆడబిడ్డను అమ్మవారిలా చూసే సంస్కృతి మనది. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో మహిళలు రాజకీయాల్లోకి వస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు పరుషపదజాలంతో విమర్శలు చేస్తే వచ్చేవాళ్లు కూడా వెనక్కి తగ్గే పరిస్థితి ఉంటుంది. ఉచ్ఛరించలేని దారుణమైన వ్యాఖ్యలను మల్లన్న చేశారు. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావద్దా?ఏదైనా ఉంటే అంశం ప్రాతిపదికన మాట్లాడాలి తప్ప ఏం మాటలివి? దాదాపు ఏడాదిన్నరగా బీసీ సమస్యలపై తెలంగాణ జాగృతి తరఫున పోరాటం చేస్తున్నాం. ఏ రోజూ తీన్మార్ మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఆయన ఎందుకు అలా అన్నారో తెలియదు. వాళ్లిద్దరిపై ఫ్రస్టేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు..తీన్మార్ మల్లన్న ఆగ్రహం

తెలంగాణ ప్రజలు పరుష పదజాలాన్ని సహించరు. మల్లన్న చేసిన వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు వెళ్లారు. సామాన్యులపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఎందుకు?ఇది ప్రజాస్వామ్యం. దీనిలో అనేకమంది ప్రజల జీవితాలు ముడిపడి ఉన్నాయి. జాగృతి ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అందులో బీసీ ఉద్యమం ఒకటి. ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తాం. నాలాంటి వాళ్లను కోట్లాది మందిని తయారు చేస్తా. తక్షణమే తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ అరెస్ట్ చేయించాలి. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌ను కలుస్తాం" అని కవిత అన్నారు.

డీజీపీకి కవిత ఫిర్యాదు

తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై డీజీపీకి కవిత ఫిర్యాదు చేశారు. పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలతో ఆమె డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గచ్చిబౌలిలో వాట్సప్ కోడ్‌తో డెకాయ్ ఆపరేషన్.. లొకేషన్‌కు వచ్చిన 14 మంది

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలిలో గంజాయి వినియోగదారులపై 'ఈగల్' టీమ్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ చేపట్టారు. పోలీసులు పేర్కొన్న లొకేషన్‌కి 14 మంది రావడంతో వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు. వివరాల్లోకి వెళితే..ఇటీవల మహారాష్ట్రకు చెందిన గంజాయి సరఫరాదారు సందీప్‌ను ఈగల్ టీమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి ఫోన్‌లోని కాంటాక్ట్ లిస్ట్ ద్వారా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. 'భాయ్ బచ్చా ఆగయా భాయ్' వాట్సప్ కోడ్‌తో గంజాయి వచ్చిందంటూ కస్టమర్లకు పోలీసులే మెసేజ్ చేశారు. దీంతో ఆ లొకేషన్‌కు 14 మంది గంజాయి వినియోగదారులు వచ్చారు. వీరిలో ఐటీ ఉద్యోగులు, రిలేషన్‌షిప్ మేనేజర్లు, ఆన్‌లైన్ ట్రేడర్లు, విద్యార్థులు, డెంటల్ టెక్నీషియన్లు ఉన్నారు. ఓ వ్యక్తి తన భార్య, నాలుగేళ్ల కుమారుడితో అక్కడికి రావడం గమనార్హం. ఈ 14 మందికి నిర్వహించిన యూరిన్ టెస్టులో పాజిటివ్ రావడంతో వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు.

# ఎంతమంది విద్యార్థులు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం

మార్కాపురం పట్టణంలోని 7వ వార్డులో తల్లికి వందనం లబ్ధిదారులతో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి ముచ్చటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మబడి వచ్చేదని ఇప్పుడు తల్లికి వందనం పథకంలో








కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల అకౌంట్లో డబ్బు జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా వార్డులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఫ్లెక్సీ కి మహిళలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వార్డులో మహిళలు కేకును కట్ చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం నాయకులు, మహిళలు, తల్లికి వందనం లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎర్ర మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టివేత

**కులకచర్ల ఎస్ఐ.రమేష్ కుమార్**

**కులకచర్ల 95 న్యూస్ జూలై 13**



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో శనివారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టి తరలిస్తుండగా మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్ట రిత్యా కేసు నమోదు చేసి చటపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## గడిసింగాపూర్ లో ఘనంగా మైసమ్మ బోనాల పండుగ



**పరిగి (95 న్యూస్) జూలై 13**

పరిగి మండలం పరిధిలోని గడిసింగాపూర్ గ్రామంలో ఆదివారం మైసమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.గ్రామంలో బోనాలు వాడ వాడ తిరుగుతూ మైసమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్ రాములు, అశోక్ రెడ్డి, మాణిక్యం, పెంటారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, వేణు, జనార్ధన్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్రీడల ద్వారా పోటీ తత్వం , ప్రశ్నించే తత్వంతో పాటు సహాయపడే తత్వం అలవరుస్తుంది



**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

రెవెన్యూ క్రీడల ద్వారా పోటీ తత్వం , ప్రశ్నించే తత్వంతో పాటు సహాయపడే తత్వం అలవరుస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీ ఓ .ఆనంద్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో పదవ జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృత ఉత్సవాలు-2025 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా వచ్చిన స్ఫూర్తిని పనులలో చూపించినట్లైతే మంచి ఫలితాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు. రెవిన్యూ సిబ్బంది దైనందిన జీవితంలో పని ఒత్తిడి వల్ల శారీరక రుగ్మతలకు దగ్గరవడం జరుగుతుందని. వాటి నిర్మూలించే విధంగా రోజు కొంత వ్యాయామానికి సమయం కేటాయించాలని అందుకు రెవిన్యూ క్రీడలు ఉపయోగపడతాయి అన్నారు. రెవిన్యూ సిబ్బంది బాగా పనిచేస్తే జిల్లా యంత్రాంగానికి మంచి పేరు వస్తుందని అన్నారు. రెవెన్యూ క్రీడల వల్ల ఒకరితో ఒకరికి పరిచయాలు ఏర్పడి సత్సంబంధాలు మెరుగుపడి ఉదయని తెలిపారు. ఇది ఒక మంచి అవకాశం అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన రిసర్వే కార్యక్రమాల ద్వారా రాబోయే దయచేసి సంవత్సరాలు ఉంటాయని అన్నారు. ఇన్ని శాఖపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బందిని అందరిని ఒక చోటకు చేర్చి క్రీడలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నిర్వహించిన సాంస్కృతల కార్యక్రమాలు బాగున్నాయని అన్నారు. అడగంగానే జిల్లా కలెక్టర్ రెవిన్యూ క్రీడలకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రెవెన్యూ క్రీడలను త్వరలోనే నిర్వహించనునట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం జూన్ 20వ తారీఖున రెవిన్యూ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దానికి ప్రభుత్వ సహకారం ఉన్నది అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ నేటికి కూడా తెలంగాణలో రెవెన్యూ అధికారులను వారి పాత స్థానాలకు బదిలీ చేయలేదని ఆంధ్రప్రదేశ్లో ఆ కార్యక్రమం వెంటనే చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. రెవెన్యూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం గొప్ప విషయం అన్నరూ జిల్లా రెవిన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ మనిషి పుట్టిన దగ్గరనుంచి గిట్టేదాకా రెవిన్యూ సర్వీసులు ఉంటాయని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చు అని అభిప్రాయపడ్డారు. క్రీడా స్ఫూర్తితో ప్రజలకు మరింత మమేకమయ్యాల ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు

.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు పావని, అనూష, వంశీకృష్ణ , జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానంతరం పది క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు,. క్యాంపు ఫైర్ నిర్వహించి ఆహుతులను అలరించారు.తొలుత గురుకృప కళా క్షేత్రం మరియు దేగా సాంబశివరావు శిష్య బృందం నిర్వహించిన నృత్యాలు అలరించాయి

## మర్రిపాడు మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**జూలై 16న శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి ఆనం**

మర్రిపాడు మండల కేంద్రంలో పేద మధ్య తరగతి ప్రజలకోసం ఉచిత నేత్ర చికిత్స క్యాంపుతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఆనం ప్రారంభించనున్నారు. జూలై 16వ తేదీ బుధవారం ఉదయం 9:30 గంటలకు స్థానిక జడ్పీ హైస్కూల్ హైస్కూల్ నందు శంకర్ నేత్రాలయం చెన్నై హాస్పిటల్ వారి సారథ్యంలో కేకే రాజా చౌదరి, ఈమెడ్ ఈవెంట్స్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ఉచిత నేత్ర చికిత్స.. మెడికల్ క్యాంపును లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం 50 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న పిహెచ్ సి నూతన భవనాల నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. ఉదయం 11:15 నిమిషాలకు మర్రిపాడు గ్రామంలో 40 లక్షలు నిధులు వెచ్చించి నిర్మిస్తున్న పలు %జజ% రోడ్లను ప్రారంభిస్తారు. మరియు 93 లక్షలు జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించబోతున్న సురక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కేజిబివి పాఠశాలను జూనియర్ కాలేజీ స్థాయికి అప్ గ్రేడ్ చేయుటకు 2 కోట్ల 54 లక్షల నిధులతో పలు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో వ్యవసాయ

## ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవం

**ప్రారంభోత్సవం లో పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి గారు**





**95 న్యూస్/జులై/13/షాద్ నగర్**

నప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే వ్యాయామాని వారి యొక్క దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని వ్యాయామంతో ఆరోగ్యాని మెరుగుపరుచుకోవాలని విశాల శ్రావణ్ రెడ్డి. అన్నారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం మహబూబ్ నగర్ రోడ్డులో గుండు మహేష్ ఉదయ్ లు ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఆల్ఫా జిమ్ ప్రారంభహోత్సవంలో పాల్గొని ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ యాజమాన్యాని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శబాష్ మాస్టర్ అహ్మద్ ఖాన్

**నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు ఎన్నికైన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్**

**95 న్యూస్/జులై/13/**

YMC అకాడమీ అధ్యర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ని విజయవాడ పట్టణం లో ఈ నెల 20 వ తారీకు జరగనున్న నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ కు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ యంగ్ అండ్ డైనమిక్ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు కు నన్ను ఎన్నుకున్నందుకు %వీజ% అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 20 వ తేదిన విజయవాడ లోని గజ్జల సరోజినీ దేవి ఫంక్షన్ హాల్ లో సినీ హీరో భాను చందర్ చేతులమీదుగా ఈ అవార్డ్స్ అందజేస్తున్నారని తెలిపారు.




## పరిగిలో ఘనంగా మైసమ్మ బోనాల ఉత్సవాలు

**పరిగి (95 న్యూస్) జూలై 13**





పరిగి మున్సిపల్ పరిధిలో ఆదివారం మైసమ్మ మాత బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...పరిగి పట్టణ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షుడు పార్థసారధి పంతులు,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్ర గడ్డపల్లి కృష్ణ ,మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుముల యాదయ్య, గనేమోని శ్రీనివాస్,బర్కని బాలకృష్ణ ,దోమ శ్రీశైలం, చిన్న నరసింహులు,మాజీ కౌన్సిలర్ టీ. వెంకటేష్,బెస్త ఆంజనేయులు,అనేం నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్లకు వేములనర్వలో ఇంటి స్థలాల పంపిణీ

**ముఖ్య అతిథులుగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు ఆలీ.**

**95 న్యూస్/జులై/13/ షాద్ నగర్**



తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేశంపేట మండలం, వేములనర్వ గ్రామ శివారులో సినీ ఆర్ట్ డైరెక్టర్లకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,ప్రముఖ సినీ నటుడు ఆలీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ రంగంలో కళాకారుల కృషి, ప్రతిభ ఎనలేనివని కొనియాడారు. వారికి ఇంటి స్థలాలు లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీతో పాటు పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. ఈ స్థలాల పంపిణీతో ఆర్ట్ డైరెక్టర్ల దీర్ఘకాలిక స్వప్నం నెరవేరిందని, ఇది వారి కుటుంబాలకు భద్రతను చేకూరుస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కు కనీస వేతనాల ప్రకారం నెలకు 30000 రూ" జీతం పెంచాలి సిఐటియు డిమాండ్.

ఆదోని పట్టణంలోనే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి కనీస వేతనాలు ప్రకారం నెలకు 36 వేల రూపాయలకు జీతం పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న పట్టణ అధ్యక్షలు తిప్పన్న, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు మూర్తి, కర్రెప్ప మీరు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను నెలకు 30000 రూపాయలు ప్రతి కార్మికులకు ఇవ్వాలని ఉన్న కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆందోళన వ్యక్తం



చేశారు, ఇప్పుడు ఇస్తున్నటువంటి జీతాలు ఏమాత్రం సరిపోవటం లేదని కుటుంబాన్ని పోషించుకోవడానికి చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యాలు పని నైపుణ్యంను బట్టి జీతాలు పెంచాలని పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ సెక్షన్ లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న వాటర్ సప్లై, ఎలక్ట్రికల్, ఎన్.ఎం.ఆర్ కార్మికులకు జీతాలు పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు అలాగే సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని దీనివలన కుటుంబంలో ఉన్నటువంటి అర్హులైన రబ్ధిదారులు నష్టపోతున్నారని అన్నారు కావున రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు, అర్హులైన వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, మహమ్మద్,వీరేష్, భాష, తిమ్మప్ప ,లోకేష్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్. కమిటీలో తిరుమలాయపాలెం మండల వాసికి చోటు.

**ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన బోడపట్ల. సతీష్ గౌడ్.**

ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నలుమూలల నుండి వివిధ నియోజకవర్గాలు , మండలాల నుండి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మిత్రులతో ఆదివారం జిల్లాలో కమిటీ తరఫున సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో ఒకరినొకరు పరిచయాలు చేసుకొని అధ్యక్ష , కార్యదర్శులు మరియు కమిటీ మొత్తం కూర్చుని వారి యొక్క వివిధ రకాల సమస్యలపై విధి విధానాలపై చర్చించుకోవడం జరిగింది. ఆ తర్వాత ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఈ కమిటీలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన బోడపట్ల సతీష్ గౌడ్ ని ప్రచార కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. వీరు ఇంతకుముందు తిరుమలాయపాలెం మండలంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సుమారు 70 మంది ఉన్న కమిటీ కి అధ్యక్షులుగా వ్యవహరిస్తూ వీరందర్నీ







ఏకతాటిపై నడిపిస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణమే స్పందిస్తూ తిరుమలయపాలెం మండల అధ్యక్షునిగా మంచి పేరును సంపాదించుకున్నారు. ఇట్టి విషయాలను గమనించిన ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ , అధ్యక్ష, కార్యదర్శులు, మారగాని వెంకట్ , పిన్నం కనకారావు, నీరుడు తిరుపతిరావు . ల కార్యవర్గం లో కమిటీ తరపున ప్రచార కార్యదర్శి బాధ్యతలను అప్పగించారు. ఈ కమిటీలో జిల్లాస్థాయిలో ప్రచార కార్యదర్శిగా బోడపట్ల . సతీష్ ఎన్నిక కావడం వలన తిరుమలాయపాలెం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరుపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోడపట్ల సతీష్ మాట్లాడుతూ ముందుగా జిల్లా అసోసియేషన్లో నాకు చోటిచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని అసోసియేషన్ నా మిత్రులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని జిల్లా బాధ్యతలు నాపై కొంతమేరకు ఉంచినందుకు ప్రతి ఒక్కరికి సహకరిస్తానని ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ని ముందుకు తీసుకుపోవటంలో ముందడుగు వేస్తానని ప్రమాణం చేశారు. అదేవిధంగా బోడ పట్ల సతీష్ కి జిల్లా అసోసియేషన్లో చోటు దక్కడం పట్ల తిరుమలాయపాలెం మండలంలోని పలువురు పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కు జగదీశ్ రెడ్డి కి సంబంధం లేదు

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్**

వట్టే జానయ్య యాదవుకు రాజకీయ బిక్ష పెట్టింది మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డినేనని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వట్టే జానయ్య యాదవ్ కు ప్రాణహాని ఉందని ఇద్దరు గన్ మెనులను పెట్టిన జగదీశ్వర్ రెడ్డి మీద అవాక్కులు చవాకులు పేల్చితే ఊరుకునేది లేదన్నారు. బడుగుల లింగ యాదవ్ ను రాజ్యసభకు పంపించిన వ్యక్తి జగదీష్ రెడ్డి అన్నారు. జానయ్య ఏ స్థాయి నుండి ఏ స్థాయికి ఎదిగాడో అందరికీ తెలుసని బీసీలకు ఏ విధంగా రిజర్వేషన్లు కల్పించాలో జగదీశ్వర్ రెడ్డికి తెలుసని మీ స్వార్థం కోసం బీసీలు అనే పదాన్ని వాడుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి దాత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందరికీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. పెద్ద నాయకులను దూషిస్తే తను పెద్ద నాయకుడిని అవుతానని అనుకుంటే అది పొరపడినట్టే అని అన్నాడు. 24 గంటలు వారి దృష్టి మొత్తం సూర్యాపేట, ఉమ్మడి నల్లగొండ జిల్లా ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి,



రైతులను ఏ విధంగా ఆదుకోవాలని ఆలోచించే వ్యక్తి అని జానయ్య ఫోన్ ట్యాపింగ్ చేసి గెలవాల్సిన అవసరం ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి లేదన్నారు. మీడియాను ఎప్పుడూ అవమానించలేదని మీడియాతో ఆయన ఎప్పుడు సన్నితంగా ఉండేవాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత కాంగ్రెస్, బిజెపి పార్టీ వాళ్లు ఎవరు రానీయకపోతే తీన్మార్ మల్లన్న దగ్గరికి పోయిన వ్యక్తి జానయ్య. తోటి బీసీలను తొక్కిన ఘనత వట్టె జానయ్యకు ఉందన్నారు. గతంలో పాలించిన నాయకులు సూర్యాపేట అభివృద్ధి గురించి పట్టించుకోలేదని కేవలం హైదరాబాదులో ఉండి ఇక్కడ రాజకీయాలు చేసేవారు, తప్ప వాళ్ళు ఎప్పుడు కూడా అభివృద్ధి గురించి ఆలోచించలేదని అన్నారు. తనకి సిట్ నుంచి నోటీసులు వచ్చాయి అంటే క్రికెట్లో ఏదో వరల్డ్ కప్ గెలిచినంత ఫీలవుతున్నాడన్నారు. ఫోన్ ట్యాపింగ్ కి జగదీశ్వర్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావాన్ని ఒక విఫల ప్రయత్నం గా చేసిన ఒక ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ మీదనే మాట్లాడటం జరిగిందని కాని జానయ్య పెట్టిన ప్రెస్ మీట్ కు ఆయన మాట్లాడే విధానానికి పొంతన లేకుండా ఉందన్నారు. ఆయన వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం, ఆయన వ్యక్తిగత కక్షాల కోసం, బీసీ వాదాన్ని ఉపయోగించుకుంటే మేమందరం కూడా బీసీలము, ఎస్సీలము, ఎస్టీలం మేమందరం కూడా ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డి అహర్నిశలు ప్రజలు, రైతాంగ, కార్మికుల, కర్షకుల కోసం, పనిచేశారని గుర్తు చేశారు.ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మీద మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే ఊరుకునేది లేదన్నారు. కేవలం తాను డబ్బుతోనే రాజకీయం చేస్తున్నావని బిసి నినాదంతో కాదన్నారు. జరిగిన సంఘనలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆకుల లవకుశ, బత్తుల రమేష్, పెన్ పహాడ్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దొంగరి యుగేందర్, రహీం (పిల్లు భాయ్) వల్దాస్ ఉపేందర్, ఎస్ కే రఫీ, సైదులు,మోహన్,వెంకన్న, మురళి,రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ను జయప్రదం చేయాలి

**ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటి చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సోమవారం నాడు జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సూర్యాపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఉండ్రుగొండ గిరి దుర్గం అభివృద్ధి కమిటి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు . సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నాయకత్వంలో 100 వాహనాల్లో తిరుమలగిరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్తారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తె లంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారని గత 18 నెలల కాలంలో



విజయవంతంగా అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రిగా దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. ఆదివారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. సోమవారం నాడు తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా రెండు లక్షల రేషన్ కార్డులను జారీ చేస్తారని తెలియజేశారు. తెలంగాణలో ఇప్పటికే మూడున్నర కోట్ల మందికి సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా అందుతున్నాయని ప్రజలందరూ కూడా రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్లను రైతు భరోసా నిధులను విడుదల చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని ఆయన చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత కరెంటు వంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. గత పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకి నెలకి 600 కోట్ల రూపాయలు వడ్డీలు కడుతూ సంవత్సరానికి ?7,200 కోట్లు వడ్డీలు కడుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాలతో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని, తెలంగాణలో జరిగిన కులగణనను నేడు బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేయడానికి నిర్ణయం తీసుకోవడానికి తెలంగాణని కారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న ,తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, యాట వెంకన్న, ధర్మనాయక్, కొండల్, అరుణ్,, శాంత కుమార్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఆదర్శం రాగిశెట్టి శ్రీనివాస్ :మాతంగి అంబేద్కర్





తాడువాయి గ్రామంలో పుట్టి పెరిగిన ఊరికి ఎంతో కొంత సహాయం చేయాలనే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి సామాజిక కార్యకర్త రాగిశెట్టి శ్రీనివాస్ అని

ఈ రోజు రాగిశెట్టి శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భముగా పుష్పంజలి ఘటించి వారి యొక్క పని విధానం గురించి,ప్రశ్నించటం ద్వారా నే అధికారుల ఆలసత్వం వీడుతారు అనే సిద్ధాంతం మన రాగిశెట్టి శ్రీనివాస్ గారిది

ఒక్క తాడువాయి గ్రామంలో నే కాకుండా మునగాల మండల కేంద్రం లో ని అధికారులందరికి సమాచార హక్కు చట్టం ద్వారా ఏ రంగమొలో అవినీతి జరగకుండా 2005 లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం ద్వారా అర్హులైన వారందరికి పెన్షన్,లు అందిచటం సకాలంలో పనిచేసే విధంగా అధికారులకు నిద్ర పట్టకుండ చేసిన "మునగాల మండల అన్నా హాజరే "గా పేరు పొందినవ్యకి రాగిశెట్టి శ్రీనివాస్

తన కున్న సైకిల్ ద్వారా గ్రామంలో అధికారులు స్పందించకుంటే,మండల అధికారులకు,వారు స్పందినచ్చకుంటే జిల్లా కలెక్టర్ ద్వారా పనులు ఉచితంగా చేసినవ్యక్తి,ఊర్లో ఏ సమస్య ఉన్న దానికి సంబందించిన అధికారులకు విన్నవించటం,పరిష్కరం వైపుగా తీసుకువెళ్లే విధంగా కృషి చేసిన ఘనత మన రాగిశెట్టి శ్రీనివాస్ గారిది

అన్నారు

# పరిమితికి మించి వైద్యం చేయరాదు

**-శ్రీశైలం గౌడ్**





-మునగాల మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మునగాల మండలం కమిటీ సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల కమిటీ సమావేశంలో మునగాల మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎరుకల శ్రీశైలం గౌడ్ పాల్గొని గ్రామీణ వైద్యులకు సలహాలు సూచనలు అందించి, వారు మాట్లాడుతూ పరిమితికి మించి వైద్యం చేయకూడదని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు.రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అర్థాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలోని ఇబ్బందులు ఉన్న ఆర్.ఎం.పి, పి.ఎం.పీ. లకు సంఘం తరపున వారిని ఆదుకుంటూ వచ్చాము అని తెలిపారు,సంఘంలోకి నూతనంగా విచ్చేసిన సభ్యులకు ఐడి కార్డు అందించారు,ఈ కార్యక్రమంలో గుణ గంటి వెంకన్న గౌడ్, ఎస్ పి. వెంకటప్పయ్య , దొంతగాని రవి బాబు భూతం శ్రీనివాస్, చిలుకూరు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నడిగూడెం గౌరవ అధ్యక్షులు వి ఎల్ ఎం గౌడ్, ఉపేంద్ర చారి వెలుగోరి అనిల్ కుమార్, ఆదినారాయణ, కనకాచారి, నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మండవ శ్రీనివాస్ గౌడ్, నరసింహుల గూడెం జానీ పాషా, , వివిధ మండలంలోని అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నా భర్త కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు.కొత్తగూడెం



పట్టణానికి చెందిన గుంటి శివరామకృష్ణ ప్లంబర్గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. పనిమీద బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఈ నెల 8 వ తేదీ సాయంకాలం 4.30 నిమిషాలకు యాక్టివా స్కూటీTS 28D4674పై ఇంటి నుండి బయటకు వెళ్లినట్లు తెలిపారు.నిన్న రాత్రి (శనివారం-) ఫోన్ చేయగా రాత్రి 7 గంటలకు చేయగా వేచి చూసి రాత్రి 10 గంటలైనా రాకపోయే సరికి తిరిగి ఫోన్ చేశానని అప్పటి నుండి తన భర్త శివరామకృష్ణ ఫోన్ స్వీచ్ ఆఫ్ వస్తుందని తెలిపింది. అదే విధంగా తన భర్తకు మద్యం తాగే అలవాటు ఉందని, ఇంతకుముందు 5 నెలల క్రితం వరకు కూడా అదే విధంగా కొత్తగూడెం బస్టాండ్లో రాత్రివరకు కూర్చుని మరల ఇంటికి తిరిగి వచ్చాడని తెలిపింది.కాని ఐదు రోజులు అయిన తనభర్త ఇంటికి రాలేదని పేర్కొంటు పోలీసులకు ఫిర్యాదు చేసింది. శివరామకృష్ణ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ సీఐ శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగనవాడి ఆయాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలను అమలు చేయాలి సిఐటియు డిమాండ్



అంగనవాడి రూరల్ ఆయాల సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత సోమక్క అధ్యక్షతన సమావేశము జరిగింది ఈ విస్తృత సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటమ్మ, రూరల్ ప్రాజెక్ట్ కార్యదర్శి వరలక్ష్మి,, మీరు మాట్లాడుతూ అంగనవాడి సంస్థలో దాదాపు 55 సంవత్సరాల కిందట నుంచి అంగన్వాడీ ఆయాలు చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకునే వారని వీరు సమస్యల పైన దేశవ్యాప్తంగా అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇప్పటికి 7000 పెంచుకోవడం జరిగిందని అన్నారు, అంగన్వాడి ఆయాలకు కనీస వేతనాల జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని , ప్రభుత్వాలు మారిన వీరు వేతనాలు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఐసిడిఎస్ సంస్థను నిర్వర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నారని ఈ సంస్థను అంగన్వాడి ఆయాలు వర్కర్లు ఐకమత్యంగా రక్షించుకోవాలి, ఆయాగ పనిచేస్తూ అనారోగ్య కారణాలవల్ల చనిపోయిన వారి కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.అంగన్వాడి ఆయాల 10వ తరగతి పాస్ అయితే వర్కర్ ప్రమోషన్లు ఇవ్వడానికి సిఐటియు గా జీవో సాధించుకున్నామని , ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను ఆయాలకు అమలు చేసి ఇన్సూరెన్స్ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వేతనాలు పెంపుకై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు హక్కుల సాధన కోసం చేయవలసి వస్తుందని పిలుపునిచ్చారు, పిలుపునిచ్చారు అనంతరం ఆయాలకు కమిటీ అధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు వినోదమ్మ, కోశాధికారి, నాగమణి 13 మందితో కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల వాల్మీకి కమిటీ నూతన అధ్యక్షుడిగా ఉమేష్ నాయుడు

చిన్నంబావి మండల పరిధిలోనే వివిధ గ్రామాలకు చెందిన వాల్మీకి సభ్యులు



అందరూ కలిసి వాల్మీకి కమిటీ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాల్మీకి కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. పాత కమిటీ సభ్యుల పదవి కాలం అయిపోవడంతో కొత్త కమిటీకి అవకాశం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన కమిటీ భాగంగా మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి సభ్యులు నూతన మండల అధ్యక్షుడిగా ఎం.ఉమేష్ నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఆర్ సత్యం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా. బి యాదగిరి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన వాల్మీకి మండల అధ్యక్షుడు ఉమేష్ ని వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వాల్మీకి మండల మాజీ అధ్యక్షులు, మండల వాల్మీకి నాయకులు మరియు వాల్మీకి కమిటీ సభ్యులు, వాల్మీకి సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థిహ దే దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన BRS పార్టీ



పార్థిహ దే దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన BRS పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యువరాజు తల్లి రాధాబాయి అనారోగ్యంతో మృతి చెందారు మరణ వార్త తెలియగానే వారి స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఈ యొక్క కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షుడు విజయరాం నాయక్ సీనియర్ నాయకులు ముద్ది సంపత్ అజ్మీర సర్దార్ నూనెటి శ్రీనివాస్ కోటారి సురేష్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన మెగా జాబ్ మేళా - భూక్య జంపన్నకు యువత కృతజ్ఞతలు

తేదీ: 13-07-2025, ములుగు



బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందనతో విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు పొందిన పలువురు యువతీ యువకులు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీల్లో సేవలు అందిస్తున్నారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీరెల్లి రంగాపూర్ గ్రామానికి చెందిన గర్దాస్ రేణుక గారు మాట్లాడుతూ, “ఈ జాబ్ మేళా ద్వారా నాకు ఉద్యోగ అవకాశం లభించింది. మా జీవితాన్ని మారుస్తున్న ఈ అవకాశానికి భూక్య జంపన్న గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను” అన్నారు.

అలాగే, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ యువత, ఉద్యోగార్థుల కుటుంబ సభ్యులు జాబ్ మేళా విజయవంతం కావడంలో కీలక పాత్ర వహించిన భూక్య జంపన్న గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మార్గదర్శకంగా నిలిచిందని ములుగు ప్రజలు అభిప్రాయపడ్డారు.

## 94 సంవత్సరాల వృద్ధురాలకు తొంటీ ఎముక ఆపరేషన్ విజయవంతం చేసిన డా. ప్రవీణ్ చీదళ్ళ అభినందనలు తెలిపిన డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ : మోదుగు జోగారావు



భద్రాద్రి కొత్తగూడెం : గణేష్ టెంపుల్, జులై (13): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ షణ్ముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఇస్రం వజ్రమ్మ, వయస్సు 94 సం.రాలు,బాత్ రూమ్ లో కాలుజారి,తుంటి ఎముక విరిగి,ఇబ్బంది పడుతుండగా, డా.జి.యస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ సంప్రదించగా ట్రస్ట్ వాళ్ళు శ్రీ షణ్ముఖ హాస్పిటల్ డా. ప్రవీణ్ చీదళ్ళ ను సంప్రదించగా, పేషంట్ శ్రీమతి వజ్రమ్మ ను హాస్పిటల్ చేర్చుకొని, పేషంట్ కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య శ్రీ పథకంలో పూర్తి ఉచితంగా వైద్యం చేసి, వృద్ధురాలికి తుంటి ఎముక ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి ఉచితంగా చేసిన డా. ప్రవీణ్ ఆర్థో ను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన డా. జి.యస్.ఆర్.కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, పేద ప్రజలకు, గిరిజన ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ సిబ్బందిని కోరినారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురం , రాఘవేంద్ర నగర్ లలో అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేపించుకున్న వారికి సీపీ(ఐ)ఎం ఖమ్మం రురల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన చెక్కులను పేల్లూరి బాలకృష్ణ 22500, పస్తం వెంకన్న 17500 , పొట్ల కృష్ణయ్య 45000 అందజేశారు. ఈ సందర్భంగా ఊరడి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి ప్రజలకు రెండు కోట్ల పదకొండు లక్షల ముప్పై నాలుగు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సిపిఎం పార్టీకే దక్కుతుందని , పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా సిపిఎం పార్టీ ముందున్న సంగతి మీ అందరికీ తెలుసు అని అన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ , రైతు సంఘం నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రజానాట్యమండలి కార్యదర్శి నందిగామ కృష్ణ , పార్టీ మండల నాయకులు ఏటుకూరి ప్రసాద్, రాయపూడి సాయిబాబా , అరవపల్లి శ్రీను ,పస్తం గోపాల్ పస్తం వెంకన్న, రేబల్లి వెంకన్న, పెళ్లూరి మారయ్య, పెల్లూరి శ్రీను, రాంబాబు, రాజేష్ ,ఆలేటి యాదయ్య, ఎదురుగట్ల గోపి, ఆలేటి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## తన కుమారుడు కనిపించట్లేదని త్రీ టౌన్ స్టేషన్ లో ఫిర్యాదు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



తన కుమారుడు ఎస్.కె ఉస్మాన్ భాష అలియాస్ సోను 24 సంవత్సరాలు కనబడటం లేదని పోలీస్ స్టేషన్ లో తన తల్లి ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి స్టార్ హాస్పిటల్ నందు డ్యూటీ అసిస్టెంట్ గా పని చేసినారు.రోజులాగానే ఈ రోజు కూడా ఆ కుమారుడు ఉదయం 9 గంటలకు డ్యూటీ పై ఇంటి నుండి వెళ్ళినాడు.మరల సాయంత్రం డ్యూటీ అయిందని ఇంటికి తిరిగి రాలేదు. నేను వెళ్లి అతని పని చేస్తున్న హాస్పటల్లో అడగగా నాకుమారుడు ఈరోజు రాలేదని చెప్పినారు బంధువులు ఇళ్ల వద్ద చుట్టుపక్కల వెతికిన ఇప్పటివరకు ఆచూకీ దొరకలేదు ఆ కుమారుడు ఏదైనా ప్రేమ వ్యవహారం ఉందా లేక ఏ ఏదైనా ఇతర కారణాల వలన ఎల్లి ఉండవచ్చునని అనుమానం ఉన్నదిఅని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఉస్మాన్ భాష అలియాస్ సోను తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ సీఐ శివ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు...



**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచినా ఇంతవరకూ ఆఊసే ఎత్తడం లేదని,ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య వారిధిగా పని చేస్తూ వృత్తి పరంగా అనేక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత,భత్యాలు లేక కుటుంబాలకు విద్యా,వైద్యం అందించలేక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే వాళ్ళ సత్తా చూపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలు,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని,లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.కొత్తగూడెం పట్టణంలో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో చెనిగరపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్,వినయ్,పూణెం మురళి,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాల్లో సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్‌లో మార్పులు.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి: భవన నిర్మాణ రంగానికి మరింత ప్రోత్సాహం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. భవన నిర్మాణాల్లో సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్‌లో పలు మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఐదు అంతస్తులలోపు నిర్మాణాలకు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమల్లో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ప్రభుత్వం మరిన్ని సానుకూల నిర్ణయాలు తీసుకుంది. గతంలో వైట్ కేటగిరీ పరిశ్రమలకు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమలు చేయని ప్రభుత్వం.. తాజా ఉత్తర్వుల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతించిన వైట్ కేటగిరీ పరిశ్రమలకు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమలు చేస్తూ మార్పులు చేసింది. 500 చదరపు మీటర్లలోపు విస్తీర్ణంలో నిర్మించే వైట్ కేటగిరీ పరిశ్రమలకు దీన్ని వర్తింపజేసింది. భవన నిర్మాణ అనుమతుల్లో అక్రమాల నివారణతో పాటు జాప్యం తగ్గించడం, అవినీతికి ఆస్కారం లేకుండా కొత్త నిబంధనలు జారీ చేసింది.

# బస్టాండ్ పరిసరాల్లో అకస్మాత్తు తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు





తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు రాత్రి సమయంలో తిరుపతి నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు జరిపి అక్కడి పరిస్థితులను స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ బస్టాండ్ సమీపంలోని ప్రజలతో నేరుగా సంభాషించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల దర్శనార్థంగా వస్తున్న భక్తులకు ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయో, ఎవరు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారా అన్న విషయాలను కూడా వివరంగా తెలుసుకున్నారు. ట్రావెల్స్ నిర్వాహకులను పిలిపించి, ప్రజలకు అసౌకర్యంగా ఉండే రీతిలో వాహనాలను పార్క్ చేయవద్దని గట్టిగా ఆదేశించారు. బస్టాండ్ ప్రాంతంలో షాపుల యజమానులతో మాట్లాడి, ట్రాఫిక్, భద్రతలపై సూచనలు చేశారు. అలాగే ఆటో డ్రైవర్లతో సమావేశమై డిజిటల్ మీటర్ల వినియోగంపై సమాచారాన్ని సేకరించారు.

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి అని సూచించిన ఎస్పీ, ఎవరు అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాల పనితీరు గురించి డీఎస్పీ నుంచి వివరాలు అడిగి తెలుసుకుని, అవి సక్రమంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

ఈ తనిఖీల అనంతరం ఎస్పీ తిమ్మినాయుడుపాలెం ఎస్సీ కాలనీలోని ప్రజలతో కూడా సమావేశమయ్యారు. శాంతి భద్రతలపై ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అడిగి తెలుసుకున్నారు. అక్కడి స్థానికులు మాట్లాడుతూ, డ్రోన్ కెమెరా ఏర్పాటుతో తమ పిల్లలు తొమ్మిదిన్నరలకల్లా ఇంటికి వచ్చేస్తున్నారు అని తెలిపారు. మద్యం సేవకులు, గంజాయి వాడకులు తగ్గుముఖం పట్టారని పేర్కొన్నారు. “మీరు చెడు మార్గం నుంచి మంచి మార్గం వైపు మళ్లితే, మీ పిల్లలు కూడా అదే మార్గంలో ఎదుగుతారు. మీలో మార్పు వచ్చినప్పుడే మీ కుటుంబాల్లో మార్పు వస్తుంది” అని ఎస్పీ స్థానికులకు బోధించారు. “డ్రోన్ ఎస్పీ”గా మీరెప్పటికీ గుర్తుండిపోతారు అని పలువురు స్థానికులు ఆయనపై ప్రశంసలు కురిపించారు.

# చంద్రగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం

**గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యాచరణ: దేవర మనోహర్**





చంద్రగిరి పట్టణంలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ అధ్యక్షత వహించారు. మండలాల పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ, “గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించడమే కాకుండా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల జనసైనికులు సమష్టిగా పని చేయాల్సిన అవసరం ఉంది” అని పేర్కొన్నారు. చురుకైన కార్యకర్తల నియామకంప్రతి గ్రామానికి ముగ్గురు చురుకైన, నిబద్ధత గల జనసైనికులను ఎంపిక చేయాలని నిర్ణయించబడింది. గ్రామాల సమస్యలు, ప్రజల అభిప్రాయాలను పార్టీకి చేరవేయడంలో వీరి పాత్ర కీలకమవుతుందని నేతలు అభిప్రాయపడ్డారు.

**పార్టీ బలోపేతానికి కార్యాచరణ**

జనసేనను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయడమే లక్ష్యంగా, ప్రతి బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, కార్యకర్తలకు శిక్షణా శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల మద్దతు పొందేందుకు సామాజిక సేవా కార్యక్రమాలు, యువతలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

**స్థానిక ఎన్నికలపై వ్యూహాలు**

లోకల్ బాడీ ఎన్నికలు పార్టీకి ఒక కీలక అవకాశమని, ప్రతి వార్డు, మండల స్థాయిలో ఓటింగ్ శాతం పెంచేందుకు డోర్ టు డోర్ ప్రచారాలు, యువతలో చైతన్యం పెంపు, సోషల్ మీడియా వినియోగం వంటి వ్యూహాలతో ముందుకు సాగాలని సూచించారు. “ఓటు అడగడమే కాకుండా ప్రజల అభివృద్ధికి మార్గదర్శకులమవ్వాలి. ప్రజాస్వామ్యాన్ని బలపరచే ప్రతి చర్యలో మన పాదాలు పదునుగా ఉండాలి” అని దేవర మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో 7 మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం చివర్లో పార్టీ అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## తొలిదశే కీలకం.. అలాంటి పొరపాట్లతో మీ ర్యాంకుకు తగ్గ సీటు రాదు!

కాకినాడ: ఏపీ ఈఏపీసెట్ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో తొలిదశ చాలా ముఖ్యమైందని నిపుణులు తెలిపారు. ఈఏపీసెట్ -2025 ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌పై అవగాహన కోసం ఈనాడు- ‘చదువు’, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జి.జి.యు.) సంయుక్తంగా ఆదివారం ఆన్‌లైన్‌లో ఉచిత వెబినార్‌ను నిర్వహించాయి. దీనిలో ఈఏపీసెట్- 2025 ఛైర్మన్ ప్రొ. సీఎస్ఆర్‌కే ప్రసాద్, కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ వెబినార్‌కు కంప్యూటర్ సైన్స్, ఏఐ ప్రొఫెసర్ నీలమేఘ శ్యామ్ దేశాయి సమన్వయకర్తగా వ్యవహరించారు. తొలిదశ కౌన్సెలింగ్‌ను నిర్లక్ష్యం చేస్తే రెండో దశలో కోరుకున్న కాలేజీ, బ్రాంచిలో సీటు రాకపోవచ్చనేది మర్చిపోకూడదని విద్యార్థులను అప్రమత్తం చేశారు. వెబ్ ఆప్షన్లు పెట్టుకొనేటప్పుడు కాలేజీ కోడ్‌లను పెట్టే విషయంలో పొరపాటు చేస్తే విద్యార్థులు సాధించిన ర్యాంకుకు రావాల్సిన సీటు రాకపోవచ్చని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కీలక సూచనలు చేశారు.

ఆందోళన వద్దు.. ఆప్షన్లలో జాగ్రత్త: కన్వీనర్

“వెబ్ కౌన్సెలింగ్ సౌకర్యవంతమైన విధానం అయినప్పటికీ విద్యార్థులు కొన్ని పొరపాట్లు చేసే అవకాశం ఉంటుంది. https://eapcet-sche.aptonline.in/EAPCET వెబ్‌సైట్‌లో ఈఏపీసెట్‌కి వెళ్లి రిజిస్టర్ కావాలి. అర్హులైన ప్రతి విద్యార్థీ కొన్ని వివరాలను పూర్తిచేయాలి. కొందరు విద్యార్థులు బీసీ-ఏ, బదులు బీ అనీ, బీ బదులు సీ అనీ లేదా ఓసీ అని పెడతారు. ఏ తప్పులూ లేకపోతే ఎస్ అంటే ముందుకు వెళతారు. నో అంటే వివరాలన్నీ మళ్లీ డిస్‌ప్లే అవుతాయి. ఆ తప్పును ఇప్పుడు సరిచేసుకోవచ్చు. ఇన్‌కం సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయకపోతే.. ఇప్పుడు అప్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఓసీ, బీసీ విద్యార్థులైతే రూ. 1200, ఎస్సీ/ఎస్టీలైతే రూ. 600 చెల్లించాలి. పేమెంట్ సక్సెస్‌ఫుల్ అని వస్తే దాన్ని ప్రింటవుట్ కూడా తీసుకోవచ్చు. ఈ ప్రక్రియ అంతా విజయవంతం అయితే రిజిస్ట్రేషన్ పూర్తయినట్టే. కొన్నిసార్లు సర్వర్ బిజీగా ఉండి పేమెంట్ సక్సెస్‌కాదు. అలాంటప్పుడు తర్వాత కట్టొచ్చు. కొన్నిసార్లు పేమెంట్ కట్ అయినా సక్సెస్‌ఫుల్ అని రాదు. అలాంటప్పుడు కంగారుపడాల్సిన పనిలేదు. ఒక విద్యార్థికి ఒక్కసారి మాత్రమే ఫీజు తీసుకుంటారు. రెండోసారి కట్టింది రిఫండ్ వచ్చేస్తుంది. కానీ దానికి నాలుగైదు రోజులు పడుతుంది. ఈ ప్రక్రియ పూర్తయితే.. ‘నో యువర్ స్టేటస్’లోకి వెళ్లి వివరాలన్నీ సరిచూసుకోవచ్చు. సర్టిఫికెట్లు ఏమైనా పెండింగ్‌లో ఉంటే తెలుస్తుంది. అప్పుడు అప్‌లోడ్ చేయాలి.” అని ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సుబ్బారావు తెలిపారు. ఆప్షన్లు పెట్టుకునే కాలేజీ కోడ్‌లను జాగ్రత్తగా గమనించాలి. కోడ్‌లన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పొరపాటు చేస్తే మీ ర్యాంకుకు రావాల్సిన సీటు రాదు.

అందుబాటులో ఉన్న కాలేజీలు, చేరాలనుకుంటున్న కాలేజీలు, బ్రాంచిలను జాబితాగా రాసుకోవాలి. ఆప్షన్లు పెట్టడం సులువే. ఎన్ని ఆప్షన్లు అయినా పెట్టుకోవచ్చు. కానీ దాని వెనుక కొంత కసరత్తు చేయాలి. ఎంచుకునే కాలేజీల్లో ఉండే సౌకర్యాలు, ప్లేస్‌మెంట్ల వివరాలు ముందే తెలుసుకోవాలి.

ఏటా పరిస్థితులు మారుతుంటాయి. గతేడాది 1000

# ప్రమాణాలు పాటించని హోటల్లపై కఠిన చర్యలు తప్పవు

**ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య**



నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని రెస్టారెంట్లు, హోటళ్లలో కార్పొరేషన్ నిర్దేశించిన ప్రజారోగ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య హెచ్చరించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీనివాస భవన్ హోటల్ ను డాక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా హోటళ్ల ట్రేడ్ లైసెన్స్, ఎన్.ఓ.సి సర్టిఫికెట్ లు తనిఖీ చేశారు. వంటశాలల్లో నిర్వహణ తీరును పరిశీలించి నిర్వాహకులను వివరణ కోరారు. చెఫ్ ల వ్యక్తిగత పరిశుభ్రత మెరుగుపరచాలని వారి ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ఆదేశించారు. నిర్దేశించిన స్థాయిలో హోటళ్లలో ప్రమాణాలు మెరుగుపరుచుకునేలా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు..అనంతరం డాక్టర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా అన్ని వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ, నిర్దేశించిన ప్రమాణాల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో మాగుంట లేఅవుట్ ప్రాంతంలోని మండి హోటల్ ను తనిఖీ చేసి ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని నోటీసులు జారీ చేశామని, అనంతరం జరిపిన తనిఖీలలో హోటల్ వారు మెరుగైన ప్రమాణాలను ఆచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.

అదేవిధంగా ప్రభుత్వం నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రజలంతా పూర్తిగా అవగాహన పెంచుకుని, క్రయ విక్రయాల సమయంలో సాధారణ సంచులను మాత్రమే వినియోగించాలని డాక్టర్ చైతన్య కోరారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని రెస్టారెంట్లు, హోటల్లు, క్యాటరింగ్ సంస్థల ప్రాంగణాలు, చిన్నస్థాయి ఆహార తయారీ విక్రయ కేంద్రాలలో ఆహార భద్రత సంస్థ నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, త్వరలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆహార ప్రమాణాల భద్రతా సంస్థలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించనున్నామని డాక్టర్ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**ఇస్కాన్ సిటీలో 2వ విధీ సి.సి. రోడ్డును ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.**

**స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఇస్కాన్ సిటీ 2వ విధీ రోడ్డు బ్యూటిఫికేషన్ పనులు చేసారు.**



నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 20వ డివిజన్ ఇస్కాన్ సిటీ 2వ వీధిలో 17లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సి.సి. రోడ్డును ప్రారంభించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20వ డివిజన్ అభివృద్ధికి 4 కోట్ల 50లక్షల రూపాయలు నిధులు కేటాయించాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

అభివృద్ధి పనులలో స్థానిక ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి..రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీ.ఎం. కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర మంత్రి నారాయణ ల సహకారంతో, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో శరవేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్థానిక ప్రజల భాగస్వామ్యంతో 4 లక్షల రూపాయల వ్యయంతో ఇస్కాన్ సిటీ 2వ విధీ రోడ్డు బ్యూటిఫికేషన్ పనులు చేసారు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రాంతవాసులు ఇస్కాన్ సిటీ 2వ వీధి స్థానికులను ఆదర్శంగా తీసుకోవాలి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కో-క్లస్టర్ ఖాదర్ భాషా,స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, నెల్లూరు రూరల్ ఎస్.టి. సెల్ అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాసులు, టిడిపి 20వ డివిజన్ అధ్యక్షుడు దారా మల్లి, టిడిపి నాయకులు ఆనంగి రమణయ్య, పోతురాజు రవి, పిచ్చి రెడ్డి, డేవిడ్ , శ్రీను, తాళ్లూరు సురేష్, భాస్కర్ రెడ్డి, నాటకరాణి నవీన్, సాగర్, దయాకర్, విజయ్ కుమార్, మధు, కృష్ణారెడ్డి, కుంభం కృష్ణయ్య, నాదముని, మధు, శ్రీనివాసులు రెడ్డి, రాజా, మధురెడ్డి, రమణారెడ్డి, బాల సిద్ధయ్య, ఎం.సి. సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, కొండయ్య, బొమ్మన శ్రీనివాసులు, చేజర్ల కవిత, శాంతి, పద్మజా యాదవ్, లక్ష్మీ యాదవ్, స్థానిక ప్రజలు పార్థసారథి రెడ్డి, వెంకటేశ్వరరావు, టి.కృష్ణారెడ్డి, ఈశ్వర్ నాయుడు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావు మృతితో తెలుగు సినీ పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయింది.

చేజర్ల



ప్రముఖ నటుడు ,మాజీ శాసనసభ్యులు కోట శ్రీనివాస రావు మరణం సినీ ప్రపంచానికి తీరని లోటు. పలు భాషల్లో 750 కి పైగా సినిమాల్లో నటించి, నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో అనేక విలక్షణమైన పాత్రలు పోషించి సినీరంగంలో తనదైన చెరగని ముద్ర వేశారు. అదే విధంగా శాసనసభ్యుడిగా విజయవాడ ప్రజలకి ఎనలేని సేవలు అందించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని
తెలుగుదేశం పార్టీ
నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి అన్నారు

## కోర్కెలు తీర్చే కల్పవల్లి గంగమ్మ తల్లి

**వైభవంగా కొనసాగుతున్న జాతర.**

**బంధువులు, మిత్రుల సందడితో కళకళ లాడుతున్న గ్రామం**



మండలంలోని వెలసి ఉన్న “గంగమ్మ” భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరా జిల్లుతోంది. శనివారం నుంచి ప్రారంభమైన గంగమ్మతల్లి తిరునాళ్ళు ఆదివారం నాడు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం ఉదయం తెల్లవారుజాము నుండే పలు రకాల సుగంధ పుష్పలతో శోభయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయం ముందర పట్టణ వాసులు పొంగళ్ళు పెట్టి, అమ్మ వారికి నైవేద్యంగా సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. బంధుమిత్రులు, స్నేహితులు అందరిని తమ తమ ఇళ్లలో విందు ఏర్పాటు చేయడంతో ఊరంతా సందడి నెలకొంది. ఈ రోజు సాయంత్రం బద్దె గొర్రె కార్యక్రమంతో జాతర ముగిస్తుంది.

## అన్నమయ్య జిల్లాలో లారీ బోల్తా.. ఎనిమిది మంది మృతి



రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్టపై బోల్తా పడింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.

రోడ్డు ప్రమాదంపై మంత్రి జనార్దన్‌రెడ్డి స్పందించారు. ప్రమాద వివరాలను జిల్లా ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతులంతా కూలీలు కావడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# ఇస్నాపూర్ సర్వే నెం 496లో యాదగిరి-శుని మాయ?





**– పేదల పట్టలకు శెటగోపం..**

**– పట్టాదారులకు బెదిరించి స్థలాలు ఖబ్జా..**

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 496 సర్వే నంబర్ లోగతంలో నిరుపేద ఎస్.సి లకు పేద గ్రామస్తులకు పట్టాలు జారీ చేసారు,ఆస్థలాన్ని సూర్యావంశీ రియల్ ఎస్టేట్ వారికీ అమ్ముకోవడం జరిగింది.2005 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇందిరమ్మ పథకం స్కీమ్ ద్వారా నీరు పేదలకు ఇండ్లు జారీ చేయగా అప్పుడు మాజీ సర్పంచ్ ఆస్థలాలను రెవిన్యూ ద్వారా వెనక్కి తీసుకోని సర్వే చేపించారు, 2007 వ సంవత్సరంలో గడ్డం శ్రీశైలం సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామస్తులకు 75 గజాల స్థలాలు 680 సర్టిపికెట్లు జారీ చేసారు, పార్ట్ 1 నందిగమ గ్రామానికి వెళ్లే దారిలో ఇంటి నిర్మాణాలు చేపట్టినారు,మరో రెండు ఎకరాల స్థలంలో అప్పట్లో మట్టి 5 పిట్ల లో మట్టి విక్రయాలు చెప్పట్టినారు ఆ స్థలంలో మరో 50 మందికి అందులో పట్టా సర్టీ పికెట్లు ఇచ్చారు.వర్షం వలన అప్పుడు గుంత స్థలంలో నీరు ఉండేది కావున స్థలంలో నిర్మాణాలు చేపట్టలేరు,ఇప్పుడు అట్టి స్థలంలో నుండి 100 పిట్ల రోడ్ రావడంతో ఆ ప్రదేశంలో భూమి విలువ పెరగడతో రోడ్ విస్తరణ లో కొన్ని ప్లాట్లు పొగ ఒక ఎకరా కి పైగా స్థలం మిగిలింది,గ్రామస్టులలో ఒకరైన తొంటోళ్ల క్రిష్ణ మాకు ఒకప్పుడు ఇచ్చాడంటూ జిరాక్స్ పాత సర్టిఫికెట్ దొరకడంతో ఇట్టి స్థలం మాది అంటూ పట్టాలు పొందిన యజమానులను బెదిరింపులకు గురి చేస్తూన్నారు,అప్పట్లో ఉన్న సర్పంచ్ పట్టాలు ఇచ్చాడు కానీ అట్టి స్థలని నిరుపేదలకు అందంచలేక పోతున్నాడు, కారణం ఆ స్థలం పైన అవగాహన లేకనా? లేదా వారికీ లొంగి ఉన్నాడా అనేది ఆశ్చర్యంగా ఉంది అని పట్టాదారులు వాపోతున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని హన్మంత్. యాదగిరి కాంగ్రెస్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కావడంతో స్థలని కబ్జా చేసుకొని చదును చేపించి అతనికి నచ్చి నట్టుగా ఒక లే ఔట్ తయారు చేసి అట్టి స్థలాలంలో బెస్మిట్ లు అతని ఇద్దరు కుమారులు కూడా అక్కడ వచ్చిన వారిని బెదిరింపులకు పాల్పడుతు అర్ధరాత్రి వరకు కాపలా ఉంటూ విక్రయలు చేస్తున్నాడు అని పట్టాదారులు వాపోతున్నారు,స్థలం పై పటాన్చెరు ఎం.ఆర్.ఓ దృష్టికి తీసికెళ్లినకూడా ఫలితం లేకుండపోయింది.తమకు న్యాయం చేయాల్సిన నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని పట్టాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, తొంటోళ్ల కృష్ణ వారిపై ఎలాంటి పాస్ పుస్తకాలు కానీ ఆన్లైన్ లో కూడా ఎలాంటి ఆధారాలు లేవు బీదప్రజలకు ఇచ్చిన ప్లాట్ల పైన దౌర్జన్యం చేసే వారిని చెట్ట పరంగా చెర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలనీ భాదితులు కోరుతున్నారు.

7

# మెహేర్వలి కాలనీ సమస్యల పరిష్కారానికి ఈర్ల రాజు సొంత ఖర్చుతో వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు




పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ పరిధి మెహేర్వలి కాలనీలో నూతనంగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ నాయకత్వంలోని కార్యవర్గం పిలుపు మేరకు బీజేపీ అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మెహర్ వ్యాలీ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించారు. వర్షాకాలంలో తీవ్రంగా ఎదురవుతున్న వరదనీటి సమస్యను స్వయంగా పరిష్కరించేందుకు తన సొంత ఖర్చుతో వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యను ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్న మెయిల్ అంజి రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని తెలిపారు. కొద్ది రోజుల క్రితం మిషన్ భగీరథ పథకం ద్వారా కాలనీలో నీటి సమస్యను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ సహా పరిసరంలోని అన్ని కాలనీలు, అపార్టుమెంట్ల సమస్యల పరిష్కారం కోసం కూడా ఎంపీ, ఎమ్మెల్సీ సహకారంతో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా మెహేర్వలి కాలనీ సొసైటీకి మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రాజేందర్ గౌడ్కు ఆయన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులు బీజేపీ మండల నేతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ అమీన్పూర్ మండల జనరల్ సెక్రటరీ రాజ్కుమార్ గౌడ్ నల్లగొని, దుర్గానగర్ ప్రెసిడెంట్ రాకేష్ సముద్రాల, మండల ఉపాధ్యక్షులు, సొసైటీ కార్యవర్గ సభ్యులు రాములు, పునీమా రెడ్డి, రామ్ప్రసాద్, సురేష్

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు...

**– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




కొత్తగూడెం, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచినా ఇంతవరకూ ఆఊసే ఎత్తడం లేదని,ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య వారిధిగా పని చేస్తూ వృత్తి పరంగా అనేక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత,భత్యాలు లేక కుటుంబాలకు విద్యా,వైద్యం అందించలేక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే వాళ్ళ సత్తా చూపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలు,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని,లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.కొత్తగూడెం పట్టణంలో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చెనిగరపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్,వినయ్,పూణెం మురళి,కిట్టుతదితరులు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

నిర్మల్ జిల్లా :-తనూర్ మండల కేంద్రానికి చెందిన ధర్మోడ్ గంగాధర్ కు ఆదివారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా లబ్ధిదారుని నివాసానికి వెళ్లి 60 వేల చెక్కును అయన అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధిలా మారిందని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వేల..రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేదలకు సీఎం సహాయనిధి కొండంత అండనిస్తుందని,మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి వివరించారు. ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారుల కుటుంబీకులు, సీఎం రేవంత్ రెడ్డికి, నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,మాజీ సర్పంచ్ అబ్దుల్ ఘని, భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌలాఖాన్,అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.



# జూలూరుపాడు మండలం రామచంద్రపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామపంచాయతీ పరిధిలో రామచంద్రపురం గ్రామంలో ఆషాడ మాస బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది చిన్న పెద్దలు భక్తిశ్రద్ధలతో ఉదయం దేవతలకు బోనాలు ఎత్తుకొని ప్రతి ఇంట స్వామివార్లకు సమర్పించారు గ్రామంలో పాడిపంట , ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామస్తులు మనస్ఫూర్తిగా కొబ్బరికాయలు కొట్టి భక్తులు మేకలు కోళ్లు స్వామివార్లకు మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చిన్న పెద్దలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆషాడ మాసం బోనాల సందర్భంగా మహా పోచమ్మ ను దర్శించుకున్న రాష్ట్ర బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా:- కేంద్రంలో మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం



జరిగిందని ఆషాడమాసం బోనాల సాంస్కృతి సాంప్రదాయాలు స్త్రీ శక్తి ప్రతీక మహిళల బోనాలను ( అన్నం బెల్లం, పసుపు, కుంకుమ లతో అలంకరించిన కుండ ) తలపై ఎత్తుకొని అమ్మవారికి సమర్పిస్తారు ఇది గౌరవాన్ని సాంస్కృతి సాంప్రదాయాలను చాటుతుందని తెలిపారు ఈ సందర్భంగా ఆడేల్లీ మహాపోచమ్మ ఆలయాన్నికూడా దర్శించుకోవడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ తన మిత్ర బృందంతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ పూజా కార్యక్రమంలో పోడెల్లి చిన్నయ్య మాజీ కౌన్సిలర్ పొ డెల్లి గణేష్ వెన్నెల చిన్నయ్య బండారి ప్రకాష్ లు పాల్గొన్నారు

# 94 సంవత్సరాల వృద్ధురాలకు తొంటీ ఎముక ఆపరేషన్ విజయవంతం చేసిన డా. ప్రవీణ్ చీదళ్ల అభినందనలు తెలిపిన డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ : మోదుగు జోగారావు



భద్రాద్రి కొత్తగూడెం : గణేష్ టెంపుల్, జులై (13): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ షణ్ముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఇస్రం వజ్రమ్మ, వయస్సు 94 సం.రాలు,బాత్ రూమ్ లో కాలుజారి,తుంటి ఎముక విరిగి,ఇబ్బంది పడుతుండగా, డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా ట్రస్ట్ వాళ్ళు శ్రీ షణ్ముఖ హాస్పిటల్ డా. ప్రవీణ్ చీదళ్ళ ను సంప్రదించగా, పేషంట్ వజ్రమ్మ ను హాస్పిటల్ చేర్చుకొని, పేషంట్ వారి కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య శ్రీ పధకంలో పూర్తి ఉచితంగా వైద్యం చేసి, వృద్ధురాలికి తుంటి ఎముక ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి ఉచితంగా చేసిన డా. ప్రవీణ్ ఆర్థో ను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన డా. జి.యస్.ఆర్.కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, పేద ప్రజలకు, గిరిజన ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ ని వారి సిబ్బందిని కోరినారు.

# అల్లం బాలకిషోర్ రెడ్డి విరాళం

**– కాష్ణాల గడ్డ బ్రిడ్జి పనులకు 2.5 లక్షల రూపాయలు**

మనుగొండ గ్రామానికి చెందిన కాష్ణాల గడ్డ బ్రిడ్జి నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి, ఒగ్గె రవి, తోట కమలాకర్, కుల పెద్దలు చాపర్తి నాగరాజు, లింగోల్ల రాజు, మాజీ సర్పంచ్ కనకయ్య, చాపర్తి సాంబయ్య, చాపర్తి ఆగయ్య, చాపర్తి మొగలి, చాపర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అల్లం బాలకిషోర్ రెడ్డి సాయం ఎంతో ప్రోత్సాహానికిగా నిలుస్తుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# వివాదాల 'మండలాధీశుడు'..
# కోట నటనను మెచ్చుకున్న ఎన్టీఆర్



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు (83) ఆదివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. స్టేట్ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేసిన ఆయన అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు. తన సినీ ప్రస్థానంలో భిన్నమైన పాత్రలు పోషించి సినీ ప్రియులను అలరించారు. ప్రతి నటుడి కెరీర్‌లో ఏదో ఒక సినిమా వివాదం అవుతుంది. రాజకీయాలపై అంతగా అవగాహన లేని కోట తన కెరీర్ ఆరంభంలో చేసిన 'మండలాధీశుడు' మూవీ వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ జీవితంలోని కొన్ని సంఘటనలు ఆధారంగా చేసుకుని రూపొందిన ఈ సినిమాలో ఎలా అవకాశం వచ్చింది? ఆ తర్వాత జరిగిన పరిణామాలేంటి? తదితర విషయాలను కోట ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

"పి.చంద్రశేఖర్‌రెడ్డి గతంలో 'నా పిలుపే ప్రభంజనం' అనే సినిమా తీశారు. అందులో ఎన్టీఆర్‌గా కైకాల సత్యనారాయణ.. చంద్రబాబుగా నూతన్ ప్రసాద్.. భూతాలరాజుగా నేను యాక్ట్ చేశాం. ఆ సినిమాలో రామారావుగారు చెప్పినట్లు ఒక డైలాగ్ చెప్పాను. అది ప్రేక్షకులకు బాగా నచ్చింది. నిజం చెప్పాలంటే ఆరోజుల్లో నేను పరిశ్రమకు కొత్త. ఇండస్ట్రీలోకి వచ్చి ఏడాదిన్నర మాత్రమే అయింది. రాజకీయాలు, ఇండస్ట్రీలోని ఇతర అంశాలపై పెద్దగా అవగాహన లేదు. 'నా పిలుపే ప్రభంజనం' చూసి ప్రభాకర్‌రెడ్డి 'మండలాధీశుడు'లో నాకు అవకాశం ఇచ్చారు. మొదట్లో చేయననే చెప్పాను. అదే సమయంలో బ్యాంక్ వాళ్లు ఉద్యోగానికి వస్తావా? రావా? అని ఒత్తిడి చేశారు. మహాత్మగాంధీలాంటి పాత్ర చేసి ఉంటే కాసేపు చూసి మర్చిపోతారు. రామారావు అంటే అప్పటి ముఖ్యమంత్రి, ఆయన తెలియని వారు ఎవరూ లేరు. ఆయన పాత్ర పోషించే అవకాశం దొరికింది. సక్సెస్ అయితే అంతా బాగానే ఉంటుంది. లేని పక్షంలో మన ఉద్యోగానికి మనం వెళ్లిపోదామనుకున్నా. ఆ సినిమా మొత్తం చూస్తే ఎన్టీఆర్‌ను ఎక్కడా విమర్శించే విధంగా ఉండదు. కేవలం ఆయనకు ఎదురైన సంఘటనలు, ఇతరులతో ఆయన వ్యవహరించే తీరు వంటివి మాత్రమే అందులో చూపించాం. ఆ సినిమా విడుదలయ్యాక ఏడాది పాటు ఎంతో ఇబ్బందిపడ్డా"

### వెండితెరపై విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు

"మా పెద్దమ్మాయిని చూసేందుకు విజయవాడ వెళ్తే.. అదే సమయంలో ఎన్టీఆర్ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. ఆయన్ను చూడటానికి వచ్చిన అభిమానులు కొందరు నాపై దాడి చేశారు. వాళ్ల నుంచి తప్పించుకుని స్టేషన్ బయటకు వెళ్లిపోయా. అప్పుడు ఒకింత బాధపడ్డాను. సినిమా తీసిన వాళ్లు, కథ రాసిన వాళ్లు బాగానే ఉన్నారు. నటుడిగా చేసినందుకు నన్నెందుకు ఇంత ఇబ్బందిపెడుతున్నారనుకున్నా. అందుకు కోపం వచ్చింది"



### ప్రోత్సహించిన ఎన్టీఆర్..

"ఆ తర్వాత కొంతకాలానికి 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' డబ్బింగ్ కోసం ఎన్టీఆర్ చెన్నైకు వచ్చారు. అదే సమయంలో చెన్నైలో ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగితే ఆయన అక్కడికి వచ్చారు. ఆయనకు కనిపించవద్దని నాకు చాలామంది చెప్పారు. నేను ధైర్యం చేసి ఆయన్ని కలిసి నన్ను నేను పరిచయం చేసుకున్నా. 'నువ్వు గొప్ప నటుడివని విన్నాను బ్రదర్. నువ్వు మరెన్నో గొప్ప పాత్రలు పోషించాలి' అని ప్రోత్సహించారు. ఆయన మాటలకు వెంటనే కాళ్లపై పడిపోయా. ఆ తర్వాత కొంతకాలానికి బాలకృష్ణ నటించిన 'రౌడీ ఇన్‌స్పెక్టర్'లో త్రివిక్రమరావు గారు నాకు అవకాశం ఇచ్చారు. 'ఈ రోల్‌కు కోట శ్రీనివాసరావు సెట్ అవుతారు. మీకు ఎలాంటి అభ్యంతరం లేకపోతే తీసుకుందాం' అని బాలకృష్ణను అడిగితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఆ విధంగా ఆయన సినిమాలో నటించా. 'మండలాధీశుడు' వల్ల ఏర్పడిన సమస్య సమసిపోయింది" అని కోట శ్రీనివాసరావు గతంలో వెల్లడించారు.



## ప్రేమ యుద్ధానికి ఏర్పాట్లు

గతేడాది 'జిగ్రా' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఇప్పుడామె ఓ ప్రేమికురాలిగా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, రణ్‌బీర్ కపూర్ జంటగా 'లవ్ అండ్ వార్' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్నారు. విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ చిత్రానికి కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. "ఈ ఏడాది చివరి నాటికి చిత్రీకరణను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు దర్శకుడు. ఇందులో భాగంగానే విక్కీ, రణ్‌బీర్‌ల మధ్య కొన్ని ముఖాముఖి సన్నివేశాలను చిత్రీకరించడానికి ప్లాన్ చేస్తున్నారు. దీని కోసం భారీ సెట్‌ను ఏర్పాటు చేశారు. ఆగస్టులో మొదలు కానుందీ ఈ షెడ్యూల్. ప్రేమ కోసం జరిగే ఈ యుద్ధంలో అలియా కూడా పాల్గొంటుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## తండ్రిగా.. కొడుకుగా..!



కథానాయకుడు అల్లు అర్జున్.. దర్శకుడు అట్లీ కలయికలో ఓ బహుభాషా చిత్రం రూపొందుతోంది. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. దీపికా పదుకొణె కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో అల్లు అర్జున్ నాలుగు పాత్రల్లో కనిపించనున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం.. దీంట్లో ఆయన తండ్రీ కొడుకుగా రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ రెండు పాత్రల కోసం లుక్స్ కూడా ఫైనల్ అయ్యాయి. ఇది సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉన్న ఆసక్తికర కథతో రూపొందుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా కోసం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తోంది చిత్ర బృందం. దీని కోసం హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ రంగంలోకి దిగింది. దీంట్లో దీపికతో పాటు మృణాల్ ఠాకూర్, రష్మిక కూడా నాయికలుగా కనిపించనున్నట్లు ప్రచారం సాగుతోంది.



## రాష్ట్రపతి చప్పట్లు కొట్టడం చూసి నా కల నిజమైందనుకున్నా

భారత సాయుధ దళాల ధైర్యం, త్యాగాలకు నివాళిగా రూపొందిన చిత్రం 'తన్వి ది గ్రేట్'. ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ నటిస్తూ, దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీక్షించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆమె కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. "ద్రౌపదీ ముర్ము మా సినిమా చూడటం మాకు గర్వంగా ఉంది. చిత్రం పూర్తయ్యాక చివర్లో ఆమె చప్పట్లు కొట్టడం చూసి నా కల నిజమైందని అనుకున్నాన"ని ఆనందం వ్యక్తం చేస్తూ ఫొటోలను ఇన్‌స్టాలో పంచుకున్నారు అనుపమ్. ఈ చిత్రం ఈ నెల 18న రానుంది. శుభాంగి దత్ ప్రధాన పాత్ర పోషించింది. ఈ చిత్రంలో జాకీ ష్రాఫ్, అరవింద్ స్వామి, బొమన్ ఇరానీ తదితరులు నటించారు.

## మలయాళంలో వర్క్ అంటే ఎంతో భయపడ్డా: శిల్పా శెట్టి

బాలీవుడ్ నటి శిల్పాశెట్టి కీలక పాత్రలో నటించిన చిత్రం 'కేడీ: ది డెవిల్'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కొచ్చిన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో శిల్పాశెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటివరకూ వివిధ భాషా చిత్రాల్లో నటించానని చెప్పిన ఆమె.. మలయాళ చిత్ర పరిశ్రమలో వర్క్ చేయాలంటే మాత్రం భయపడ్డానని అన్నారు. అందుకు గల కారణాన్ని కూడా వెల్లడించారు."కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటివరకూ వివిధ భాషల్లో యాక్ట్ చేశాను. హిందీతోపాటు తెలుగు, తమిళం, కన్నడలో విభిన్నమైన చిత్రాల్లో నటించాను. అయితే, మలయాళ చిత్ర పరిశ్రమలో పనిచేయడానికి మాత్రం నేనెంతో భయపడ్డా. అందుకే ఆ పరిశ్రమ నుంచి ఎన్నో అవకాశాలు వచ్చినా వాటిని అంగీకరించలేకపోయా. వ్యక్తిగతంగా నాకు మలయాళ చిత్ర పరిశ్రమ అంటే గౌరవం ఉంది. మలయాళీ చిత్రాలు చూస్తుంటా. భావోద్వేగాలను ఎంతో చక్కగా స్క్రీన్ మీదకు తీసుకువస్తారు. అక్కడి వారి వర్క్ చూసి ఎన్నోసార్లు ఆశ్చర్యపోయా. ఆ పరిశ్రమలో ఏదైనా సినిమా అంగీకరిస్తే.. నా పాత్రకు సరైన న్యాయం చేయలేనేమోననిపిస్తుంది. అందుకే ఇప్పటివరకూ అక్కడ సినిమా అంగీకరించలేదు. భవిష్యత్తులోనైనా ధైర్యం తెచ్చుకుని యాక్ట్ చేస్తానేమో చూడాలి. జీవితంలో తప్పకుండా ఒక్క మలయాళ సినిమా అయినా చేస్తా" అని ఆమె తెలిపారు.ఆ చిత్రపరిశ్రమకు సంబంధించి అగ్ర నటుడు మోహన్‌లాల్ అంటే తనకెంతో ఇష్టమని ఆమె చెప్పారు. "భారతీయ చలన చిత్రపరిశ్రమలో ఉన్న గొప్ప నటుల్లో మోహన్‌లాల్ ఒకరు. ఆయన అద్భుతంగా నటిస్తారు. ఆయనతో కలిసి వర్క్ చేయాలని ఉంది. అవకాశం వస్తే తప్పకుండా వర్క్ చేస్తా" అని తెలిపారు 'కేడీ: ది డెవిల్' విషయానికి వస్తే.. ధ్రువ సార్జా హీరోగా దర్శకుడు ప్రేమ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'కేడీ: ది డెవిల్' రీష్మ హీరోయిన్. శిల్పా శెట్టి, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషించారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది సిద్ధమవుతోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రాన్ని అన్ని భాషల్లో విడుదల



## ప్రత్యేక గీతం కోసం సన్నద్ధం

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు వశిష్ఠ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. ఇది ఓ పాట మినహా ఇప్పటికే చిత్రీకరణ ముగించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడా మిగిలి ఉన్న ఒక్క ప్రత్యేక గీతాన్ని తెరకెక్కించేందుకు సినీ వర్గాలు సిద్ధమవుతున్నాయి. దీని కోసం బాలీవుడ్ భామ మౌనిరాయ్‌తో కలిసి చిరు ఈనెలాఖరు నుంచి రంగంలోకి దిగనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ పాట కోసం హైదరాబాద్‌లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేస్తోంది చిత్ర బృందం. ఇప్పుడీ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిసింది. ఈ ఒక్క పాటకు భీమ్స్ సిసిరోలియో స్వరాలందించగా.. ఈ చిత్రంలోని మిగిలిన అన్ని గీతాలకు ఎం.ఎం.కీరవాణి సంగీతమందించారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ సెప్టెంబరు లేదా అక్టోబరులో తెరపైకి వచ్చే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఇక ప్రస్తుతం చిరంజీవి - అనిల్ రావిపూడి కలయికలో రూపొందుతున్న కొత్త సినిమా శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది.